అనుదినం జనపక్షం
www.navatelangana.com
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
ఆదిలాబాద్, నిర్మల్, మంచిర్యాల
కుమురం భీం-ఆసిఫాబాద్
సోమవారం 03 మార్చి 2023

అగ్రికల్చర్ కళాశాల ఏర్పాటు పట్ల హర్షం

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

సీఎం కేసీఆర్ ఇచ్చిన హామీ మేరకు జిల్లాలో వ్యవసాయ కళాశాల ఏర్పాటుకు ప్రభుత్వం పచ్చ జెండా ఊపింది. 2023-24 విద్య సంవత్సరం నుండే వ్యవసాయ కళాశాలను ప్రారంభించనున్నట్టు ఎమ్మెల్యే ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వ్యవసాయ యూనివర్సిటీ అకాడమిక్ కౌన్సిల్ సమావేశంలో ఈ మేరకు తీర్మానం జరగడంతో జిల్లా ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. గతంలోనే జిల్లాకు కళాశాల మంజూరు కాగా కరోనా కారణంగా కొంత ఆలస్యం జరిగిందని తెలిపారు. జిల్లా అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగుతోందని తెలిపారు. వెనకబడిన జిల్లాగా పేరుగాంచిన జిల్లాను అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నడుపుతున్నామని తెలియజేశారు. అందుకు సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్‌లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

పాపన్న గౌడ్ జీవితాన్ని యువత ఆదర్శంగా తీసుకోవాలి

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

మొఘల్ సామ్రాజ్యానికి వ్యతిరేకంగా గెరిల్లా సైన్యాన్ని ఏర్పాటు చేసి పోరాడిన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జీవితాన్ని యువత ఆదర్శంగా తీసుకోవాలని మాజీ జెడ్పీ చైర్‌పర్సన్ సుహాసినిరెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆదివారం సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ జయంతి సందర్భంగా ఆమె నివాసంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పట్టణంలో సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అనంతరం పట్టణానికి చెందిన పలువురు యువకులు పార్టీలో చేరగా వారికి కండువా కప్పి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో నాయకులు గన్నోజి విజయ్ కుమార్, తోకల నరేష్, వెంకట్‌రెడ్డి, కాంత, ముఖీమ్, రాము, రాజు, అభి, శశి, కిరణ్‌రెడ్డి ఉన్నారు.

జిల్లాలో ఆంధ్ర మహిళా మోర్చా కార్యదర్శి పర్యటన

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

కేంద్ర ప్రభుత్వం పోషణ అభియాన్ కార్యక్రమాన్ని 2018 నుండి ప్రారంభించి రాష్ట్రానికి నిధులు ఇచ్చిందని, ఇచ్చిన నిధులను పూర్తిస్థాయిలో నిధులు ఖర్చు చేయకుండా దారిమళ్లించారని బీజేపీ పార్టీ ఆంధ్రప్రదేశ్ మహిళా మోర్చా ప్రధాన కార్యదర్శి సాలగ్రామ లక్ష్మీ ప్రసన్న ఆరోపించారు. ఆదివారం జిల్లాలో చేపట్టిన ప్రవాస్ యోజన కార్యక్రమంలో భాగంగా ఆమె పాల్గొన్నారు. ఇందులో భాగంగానే వివిధ ప్రాంతాలలోని అంగన్‌వాడీ కేంద్రాలను, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను, బాలికల వసతి గృహాలను ఆమె సందర్శించారు. ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వ పథకం ద్వారా అంగన్‌వాడీ కేంద్రాల్లో గర్భిణీ స్త్రీలకు అందిస్తున్న పౌష్టికాహారాన్ని ఆమె పరిశీలించారు. అనంతరం ఎస్సీ బాలికల వసతి గృహాన్ని సందర్శించారు. వారికి అందిస్తున్న ఆహార నాణ్యతను పరిశీలించి, విద్యార్థులను మెనూ గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ మేరకు లక్ష్మీ ప్రసన్న మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నాణ్యతను పాటించకుండా గర్భిణీ స్త్రీలకు అందిస్తున్న పౌష్టికాహార కిట్లను సరఫరా చేయడంలో జరుగుతున్న అవకతవకలను ఆమె ఎండగట్టారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో పిల్లలకు అందిస్తున్న పాల ప్యాకెట్లపై కేసీఆర్ ఫోటో మాత్రమే ముద్రించి, ప్రధాన మంత్రి ప్రస్తావన లేకపోవడం స్టిక్కర్ ప్రభుత్వంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు ధోనిజ్యోతి, రాష్ట్ర నాయకురాలు చిలుకూరి జ్యోతిరెడ్డి, పద్మాగౌడ్, ఉమామహేశ్వరి, శ్యామల, హరిత ఉన్నారు.

రిమ్స్‌లో స్మైల్ సొసైటీ ఆధ్వర్యంలో అన్నదానం

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

రిమ్స్ ఆవరణలో స్మైల్ సొసైటీ ఆధ్వర్యంలో ఆదివారం అన్నదానం నిర్వహించారు. ఈ సందర్భంగా సొసైటీ అధ్యక్షుడు కేమ శ్రీకాంత్ మాట్లాడుతూ గత 21 వారాలుగా సొసైటీ ఆధ్వర్యంలో ప్రతి ఆదివారం తమ వంతుగా రోగుల సహాయకులకు, పేదలు, నిస్సహాయుల ఆకలి తీరుస్తున్నామని పేర్కొన్నారు. కార్యక్రమంలో సొసైటీ ప్రతినిధులు, భూరె సురేష్, రామకృష్ణ, విశాల్, మోతిలాల్, గంభీర్, ప్రశాంత్ పాల్గొన్నారు.

ఒక్కటైన అన్నదమ్ములు

నవతెలంగాణ-లక్ష్మణచాంద

బలగం సినిమా స్ఫూర్తితో ఆదివారం ఇద్దరు అన్నదమ్ములు ఒక్కటయ్యారు. ఇంటి స్థలం వివాదంతో విడిపోయిన అన్నదమ్ములు గుర్రం పోసులు, గుర్రం రవి ఒక్కటయ్యారు. సమస్య పరిష్కారం కాకుండా మిగిలిపోయింది. ఇది ఇలా ఉండగా శనివారం మండల కేంద్రంలో సర్పంచ్ ముత్యంరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన బలగం మూవీని ఆ ఇద్దరు అన్నదమ్ములు చూడటంతో ఆదివారం కులపెద్దల సమక్షంలో పరిష్కారం దొరికింది. బలగం ఎఫెక్ట్ వీరిపై చూపింది. సర్పంచ్ సమక్షంలో ఇద్దరు అన్నదమ్ములు ఒకటయ్యారు. మొత్తానికి సర్పంచ్ ఆశించిన ఫలితం రావడంతో గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేశారు.

చలివేంద్రం ప్రారంభం

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

వేసవిలో ప్రజల దప్పికను తీర్చేందుకు గాను పలువురు స్వచ్ఛందంగా చలివేంద్రాలను ఏర్పాటు చేస్తూ ఉదారతను చాటుతున్నారు. అందులో భాగంగా ఆదివారం జిల్లా కేంద్రంలోని పెన్షనర్స్ భవన్ ఎదుట విశ్రాంత ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. సంఘం అధ్యక్షుడు లక్ష్మారెడ్డి చలివేంద్రాన్ని ఈ సందర్భంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సంఘం సభ్యులు ఎంబడి సురేష్, నారాయణరెడ్డి, అశోక్, హన్మంతు రెడ్డి పాల్గొన్నారు.

ప్రజల వద్దకు ఆర్టీసీ

నవతెలంగాణ-లక్ష్మణచాంద

మండలంలోని ధర్మారం గ్రామంలో ప్రజల వద్దకు ఆర్టీసీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ధర్మారం గ్రామానికి 8 ట్రిప్పులు బస్సులు నడుస్తున్నాయని డిపో మేనేజర్ సాయన్న అన్నారు. ఈ గ్రామం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిందని ఎన్నో గ్రామాల నుండి మహాపోచమ్మ ఆలయానికి, కోతి దేవుని ఆలయానికి వేలల్లో భక్తులు వస్తుంటారని అన్నారు. బస్సుల్లో ప్రయాణికులు అంతంతగానే ప్రయాణిస్తున్నారని డిపో మేనేజర్ పేర్కొన్నారు. ఈ గ్రామంలో విద్యార్థులకు ఉచిత బస్ పాసులు, దివ్యాంగులకు 50శాతం రాయితీతో కూడిన బస్ పాసులు గ్రామానికే వచ్చి ఇవ్వడం జరిగిందని తెలిపారు. గ్రామ ప్రజలు బస్సు ముందర ఆటోలు పెట్టకుండా సహకరించాలని డిపో మేనేజర్ విన్నవించారు. గ్రామస్తులు కోరుకున్న సమయానికి బస్సులు వంపుతామని సహకరించాలని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ రాజేందర్‌రెడ్డి, ఉపసర్పంచ్ దశరథ్, బి.రాజేశ్వర్, ప్రభాకర్ నాగుల, వీడీసీ సభ్యులు, యూత్ సభ్యులు సుమన్, భరత్, వినిత్, నారాయణరెడ్డి, ఆర్టీసీ సిబ్బంది టీవీ రమణ, ఎల్ నర్సయ్య పాల్గొన్నారు.

గోశాల ప్రారంభోత్సవం

నవతెలంగాణ-ఆదిలాబాద్‌రూరల్

అదిలాబాద్ పట్టణంలోని 4వ వార్డు అనుకుంట, బంగారుగూడ పరిధిలో ఆదివారం గోమాత సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో బంగారుగూడలో నూతనంగా ఏర్పాటు చేసిన గోశాల ప్రారంభోత్సవ కార్యక్రమానికి బీజేపీ రాష్ట్ర నాయకురాలు సుహాసినిరెడ్డి హాజరై ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ పార్టీ శ్రేణులు, కార్యకర్తలు గోమాత సేవా సమితి సిబ్బంది పాల్గొన్నారు.

కాంగ్రెస్ మండల అధ్యక్షురాలిగా లక్ష్మీబాయి

నవతెలంగాణ-ఇంద్రవెల్లి

కాంగ్రెస్ మండల కమిటీ ఎన్నికలను ఉట్నూర్ జెడ్పీటీసీ చారులత అధ్యక్షతన ఎన్నుకున్నారు. మండల అధ్యక్షురాలుగా లక్ష్మీబాయి, ఉపాధ్యక్షురాలుగా మంజుల, సెక్రటరీగా అనిత, గీత, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షురాలుగా రేఖాబాయి, గౌరవ సభ్యులుగా విశాఖ, గీత, విజయమాల, సంధ్యారాణి, జయశ్రీ, రేఖా ఏన్నుకున్నట్లు ఆమె తెలిపారు. ఎన్నికైన వారు రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీ పురోగతికి కృషిచేస్తామని పేర్కొన్నారు. తెలంగాణలో రాబోయేది కాంగ్రెస్ పార్టీయేనని ఆశాభావం వ్యక్తం చేశారు.

పది పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి

నవతెలంగాణ-కెరమెరి

నేటి నుండి జరగబోయే పది వార్షిక పరీక్షలకు అధికారులు ఏర్పాట్లు పూర్తి చేశారు. మండలంలో రెండు పరీక్ష కేంద్రాలు కేటాయించగా కెరమెరిలో 165 మంది విద్యార్థులు, ఏడు గదులకు గాను సిబ్బంది 14 మంది, మోడీలో 175 మంది విద్యార్థులకు గాను 8 గదులు సిద్ధం చేయగా 15 మంది సిబ్బందిని సర్దుబాటు చేసినట్టు చీఫ్ సూపరింటెండెంట్ ఆడే ప్రకాష్ తెలిపారు. ఈ సందర్భంగా చీఫ్ సూపరింటెండెంట్ మాట్లాడుతూ విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకున్నట్లు ఆయన పేర్కొన్నారు. అయనతో పాటు ఉపాధ్యాయులు భరత్ రావు తదితరులున్నారు.

పది పరీక్షలకు వేళాయే..!

- నేటి ఉదయం 9.30గంటల నుంచి ప్రారంభం
- ఉమ్మడి జిల్లాలో 37,051మంది విద్యార్థులు
- పరీక్ష కేంద్రాల్లో ఏర్పాట్లు పూర్తిచేసిన అధికారులు

నవతెలంగాణ- ఆదిలాబాద్ ప్రాంతీయ ప్రతినిధి

విద్యార్థులకు తొలిమెట్టుగా భావించే పదో తరగతి పరీక్షలు సోమవారం నుంచి ప్రారంభం కానున్నాయి. ఉమ్మడి జిల్లావ్యాప్తంగా 37,051 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నారు. ఇందుకు అధికార యంత్రాంగం 196 పరీక్ష కేంద్రాలను ఏర్పాటుచేసింది. ఉదయం 9.30గంటల నుంచి పరీక్షలు ప్రారంభం కానున్నాయి. కాగా పరీక్షా సమయం కంటే కేవలం ఐదు నిమిషాలు ఆలస్యానికి మాత్రమే అనుమతించనున్నారు. అంతకుమించి సమయం దాటితే లోనికి అనుమతించేదిలేదని స్పష్టం చేస్తున్నారు. ఇందుకు విద్యార్థులు పరీక్ష కేంద్రాలకు ముందుగానే చేరుకోవడం ఉత్తమం. ఆయా కేంద్రాల్లో తాగునీరు, విద్యుత్, ఫర్నిచర్ తదితర అవసరమైన సౌకర్యాలను కల్పించింది. వేసవి కాలం దృష్ట్యా తాగునీరు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు కూడా అందుబాటులో ఉంచనున్నట్లు అధికారులు చెబుతున్నారు.



ఉమ్మడి జిల్లాలో 37,051 విద్యార్థులు

ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో ఈ ఏడాది 37,051 మంది విద్యార్థులు పదో తరగతి వార్షిక పరీక్షలు రాయనున్నారు. ఇందుకు గాను జిల్లావ్యాప్తంగా 196 పరీక్ష కేంద్రాలను ఏర్పాటుచేశారు. ఆదిలాబాద్ జిల్లాలో 54 పరీక్ష కేంద్రాలకు గాను 10,687మంది, నిర్మల్ జిల్లాలో 48 కేంద్రాలకు గాను 9078మంది, కుమురంభీం ఆసిఫాబాద్ జిల్లాలో 39 పరీక్ష కేంద్రాలకు 7151మంది, మంచిర్యాల జిల్లాలో 55 కేంద్రాల్లో 10,125 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నారు. ఈ పరీక్షల నిర్వహణకు సంబంధించి డిపార్ట్‌మెంట్ అధికారులు, చీఫ్ సూపరింటెండెంట్లు, ఇన్విజిలేటర్లు, ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలను నియమించారు. పరీక్షలు పకడ్బందీగా నిర్వహించేందుకు ఆయా కేంద్రాల వద్ద పోలీసు బందోబస్తును ఏర్పాటుచేశారు. కేంద్రాల వద్ద 144సెక్షన్ అమలు చేయనున్నారు.

ముందుగానే చేరుకోవాలి..!

తొలిసారి బోర్డు పరీక్షలు రాస్తున్న విద్యార్థులు ఎలాంటి భయాందోళనకు గురికాకుండా పరీక్ష కేంద్రాలకు ముందుగానే చేరుకుంటే బాగుంటుంది. ఒత్తిడి, ఆందోళన దరిచేరకుండా ఉంటుంది. విద్యార్థులు పరీక్ష కేంద్రాలకు సరైన సమయానికి చేరుకునేలా ఆర్టీసీ సంస్థ బస్సులను కూడా నడిపిస్తోంది. ఇప్పటికే ఆ సంస్థ అధికారులు ఇందుకు సమాయత్తమయ్యారు. ఇది వరకు బస్సులు వెళ్లలేని మూడు, నాలుగు రూట్లలో కూడా ప్రత్యేకంగా పరీక్షల కోసం నడిపించేలా ఏర్పాట్లు చేస్తున్నారు. మరోపక్క కిందటేడాది ఉమ్మడి జిల్లాలో పదో తరగతి ఫలితాలు ఆశాజనకంగా వచ్చాయి. ఈ ఏడాది కూడా మంచి ఫలితాలు రాబట్టేందుకు అధికార యంత్రాంగం కృషిచేస్తోంది. ఇప్పటికే పదో తరగతి విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహించి సన్నద్ధం చేశారు.

ప్రశాంతంగా పరీక్షలు రాయాలి

టి.ప్రణీత, విద్యాశాఖాధికారి, ఆదిలాబాద్

పదో తరగతి విద్యార్థులు ప్రశాంతంగా పరీక్షలు రాసేలా అన్ని ఏర్పాట్లు పూర్తిచేశాం. పరీక్ష కేంద్రాల్లో తాగునీరు, విద్యుత్ తదితర సౌకర్యాలను కల్పించాం. పరీక్ష సమయానికి ముందుగానే కేంద్రాలకు చేరుకోవాలి. ఆర్టీసీ సంస్థ కూడా ఆయా రూట్లలో బస్సులు నడిపిస్తోంది. విద్యార్థులు ఎలాంటి ఆందోళన చెందకుండా ప్రశాంతంగా పరీక్షలు రాయాలి.

బీఆర్ఎస్‌తోనే అన్ని వర్గాలకు న్యాయం

బీఆర్ఎస్ జిల్లా పరిశీలకులు, మాజీ ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణ్



నవతెలంగాణ-జైనూర్

బీఆర్ఎస్ హయాంలోనే తెలంగాణలో అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరుగుతోందని బీఆర్ఎస్ జిల్లా పరిశీలకులు, మాజీ ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణ్, జడ్పీ చైర్‌పర్సన్ కోవలక్ష్మి అన్నారు. ఆదివారం మండలకేంద్రంలోని రాణీదుర్గావతి చౌరస్తా వద్ద బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, సిర్పూర్(టి) ఎమ్మెల్యే కోనేరు కోనప్ప, ఆసిఫాబాద్ నియోజకవర్గ ఎమ్మెల్యే ఆత్రం సక్కు అధ్యక్షతన నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనానికి వారు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ముందుగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ రాసి పంపిన నివేదికలను చదివి వినిపించారు. అనంతరం మండలంలోని 26 గ్రామ పంచాయతీల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, కార్యకర్తలు, శ్రేణులు, చైర్మన్‌లు తమతమ సమస్యలను సభా ముఖంగా విన్నవించారు. అనంతరం వారు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా కళ్యాణలక్ష్మీ, షాదీముబారక్, రైతుబంధు, రైతుబీమా, పెన్షన్ పథకాలను ప్రవేశపెట్టిన ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వానిదే అన్నారు. ఎన్నో త్యాగాలతో పోరాడి సాధించిన తెలంగాణలో అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి కేసీఆర్ చేస్తున్న పథకాలతోనే ప్రజలకు మేలు చేకూరుతుందన్నారు. ఎన్నికల సమయంలో వివిధ పార్టీల నాయకులు ప్రజలను మోసం చేయడానికి గ్రామీణ ప్రాంతాలకు వస్తున్నారన్నారు. రాబోయే రోజుల్లో ఎన్నికల్లో ప్రజలను ఓటు అడిగేందుకు అబద్దాలు మాట్లాడుతున్నారని మండిపడ్డారు. ఉమ్మడి రాష్ట్రంలో కుమురంభీ నివసించిన జోడేఘాట్‌లో కనీసం వర్ధంతి నిర్వహించని కాంగ్రెస్ ప్రభుత్వం మళ్లీ అధికారంలోకి రావడానికి బట్టి విక్రమార్క నియోజకవర్గంలో పాదయాత్ర చేయడం సిగ్గుచేటన్నారు. బట్టి విక్రమార్క యాత్రలో కనీసం 50 మంది కూడా లేకుండా జిల్లాలో బట్టి యాత్ర పూర్తిగా విఫలమైందన్నారు. అనంతరం ప్రభుత్వం నుంచి వచ్చిన సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరించాలని కోరారు. జడ్పీ చైర్‌పర్సన్ కోవలక్ష్మి మాట్లాడుతూ ఉమ్మడి జిల్లా ఎంపీ సోయం బాపురావు ప్రజలకు అబద్దాలు చెప్పి గెలిచారని మండిపడ్డారు. కేంద్రంలో అధికారంలో ఉండి ఎంపీ అయినప్పటి నుండి నేటి వరకు ఏం అభివృద్ధి చేశారని ప్రశ్నించారు. గతకొన్ని నెలల నుంచి జిల్లాలో ఎంపీ సోయం బాపురావు కనిపించడంలేదని అన్నారు. జిల్లా ప్రజలు ఆయనను ఓటు వేసి గెలిపిస్తే ప్రజలకు సేవ చేయకుండా అబద్దాలు మాట్లాడుతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అరిగెల నాగేశ్వర్‌రావు అనంతరం ముఖ్య అతిథులకు జైనూర్ బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు ఇంతియాజ్‌లాల ఆధ్వర్యంలో శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు.

బీఆర్ఎస్‌లో పలువురు చేరిక

జైనూర్ మండలకేంద్రంలో ఎంపీటీసీ(1) రూకయ్య కాంగ్రెస్ నుండి, అదేవిధంగా బీజేపీ బీసీసెల్ మండలాధ్యక్షుడు ముండె సతీష్‌తో పాటు పలువురు యువకులు బీఆర్ఎస్‌లో చేరారు. బీఆర్ఎస్‌లో చేరిన వారికి జిల్లా అధ్యక్షుడు, జడ్పీ చైర్‌పర్సన్ ఆధ్వర్యంలో కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కనక యాదవరావు, జిల్లా జడ్పీ కోఆప్షన్ సభ్యుడు సయ్యద్ అబూతాలిబ్, ఎంపీపీ కుమ్ర తిరుమల విశ్వనాథ్, వైస్ ఎంపీపీ చిర్లె లక్ష్మణ్ యాదవ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఆత్రం భగవంత్‌రావు, సహకార సంఘం చైర్మన్ కొడప హన్నూపటేల్, కేంద్రె శివాజీ, ఎంపీటీసీలు కుమ్ర భగవంత్‌రావు, ఆత్రం జుగాజీరావు, బీబీనూర్, నాయకులు అజ్జులాల, సర్పంచ్‌లు మెస్రం పార్వతి లక్ష్మణ్, కనక ప్రతిభ వెంకటేశ్, మడావి భీంరావు, మెస్రం రాహుల్, మండల కోఆప్షన్ సభ్యుడు అఫ్రోజ్‌ఖాన్, కినుక రాంషావ్, గుణాజీ, బీఆర్ఎస్ నాయకులు మెస్రం అంబాజీ, జెన్నవార్ పవన్, జాడి రవీందర్, ఆత్రం శంకర్, కూసం మారు పాల్గొన్నారు.



మాటల గారడికి మరోసారి మోసపోవద్దు

- సీఎల్పీ నేత భట్టి విక్రమార్క



నవతెలంగాణ-భీమారం

కేసీఆర్ మాటల గారడీకి మరోసారి మోసపోవద్దని సీఎల్పీ నేత భట్టి విక్రమార్క ప్రజలకు పిలుపునిచ్చారు. చెన్నూర్ నియోజకవర్గంలో చేపట్టిన హాత్ సే హాత్ జోడో పాధయాత్ర ఆదివారం భీమారం మండలంలో కొనసాగింది. మండలంలోని దాంపూర్, ఖాజీపల్లి, బూరుగుపల్లి గ్రామాల మీదుగా మండల కేంద్రానికి చేరుకోగా ఆయనకు మంగళ హారతులతో ఘన స్వాగతం పలికారు. భట్టి పాదయాత్ర ప్రజలకు అభివాధాలు చేస్తూ కొనసాగింది. ప్రజలు కాంగ్రెస్ అభిమానులు ఆయనను శాలువాలతో సత్కరించి, పార్టీపై ఉన్న అభిమానం చాటుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రత్యేక రాష్ట్రం ప్రజలు కాంక్షించిన తెలంగాణలో కేసీఆర్ కుటుంబ పాలనతో బంధీగా మారిందని ఎద్దేవ చేశారు. ఏ చోటకు వెళ్ళినా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు, బీఆర్ఎస్ పాలనపై వ్యతిరేకత కనిపిస్తోందని అన్నారు. ప్రత్యేక తెలంగాణలో నీళ్ళు, నిధులు, నియామకాలన్న నినాధాన్ని విస్మరించి ప్రజలను మోసం చేస్తున్న కేసీఆర్‌కు రాబోవు ఎన్నికల్లో ప్రజలు బుద్ధి చెబుతారన్నారు. ప్రజా ధనాన్ని దండుకునేందుకే ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టును రీ డిజైన్ పేరుతో కాళేశ్వరం తరలించి, ప్రజా ధనాన్ని కొళ్ళగొట్టారని అన్నారు. గారడి మాటలతో ప్రజలను మోసం చేస్తూ తెలంగాణ సంపదను తన స్వంత ఆస్తిగా వెనకేసుకుంటున్నాడని విమర్శించారు. ఇలాంటి పరిస్థితుల్లో తెలంగాణ ప్రజల కష్టాలుగట్టేక్కాలంటే, పేద ప్రజల బతుకులు మారాలన్నా కేవలం ఇందిరమ్మ రాజ్యంతోనే సాధ్యం అవుతోందన్నారు. ప్రజా అభిష్టం మేరకు ప్రత్యేక రాష్ట్రం ఇచ్చిన కాంగ్రెస్‌ను వచ్చే ఎన్నికల్లో గెలిపించాలని కోరారు. పాద యాత్రలో డీసీసీ అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ, నియోజకవర్గ నాయకులు పాల్గొన్నారు. రాత్రి మండల కేంద్రంలోని జాతీయ రహదారిపై రోడ్డు షోలో భారీగా ప్రజలు పాల్గొనున్నారు. అనంతరం పోలంపల్లి గ్రామంలో రాత్రి భట్టి బస చేసి సోమవారం పాదయాత్ర కొనసాగనుంది.

ఏకలవ్య పాఠశాల సందర్శన

నవతెలంగాణ-కాగజ్‌నగర్

కాగజ్‌నగర్‌లోని ఏకలవ్య మోడల్ రెసిడెన్సియల్ పాఠశాలను ఆదివారం ఏపీ రాష్ట్ర మహిళా మోర్చా ఉపాధ్యక్షురాలు తుమ్మల పద్మజ లక్ష్మి సందర్శించారు. విద్యార్థులను కలిసి అక్కడి వసతుల గురించి అడిగి తెలుసుకున్నారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని కేంద్ర ప్రభుత్వం ఈ పాఠశాలలను మంజూరు చేసిందని ఈ సందర్భంగా ఆమె అన్నారు. అనంతరం కస్తూర్బా బాలికల పాఠశాలను సందర్శించారు. సర్దార్‌బస్తీలో స్వశక్తి కరుణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు కొమురం వందన, ప్రధాన కార్యదర్శి పి రాణి, నాయకురాళ్లు డాక్టర్ కొత్తపల్లి అనిత, కిరణ్‌బేబి, చిప్ప మౌనిక, శైలజ, అల్లి కల్పన పాల్గొన్నారు.



న్యాయం జరగలేదని కూతురు ఆత్మహత్య

- దోషులకు శిక్షించాలని తల్లి నిరాహార దీక్ష



నవతెలంగాణ-రెబ్బెన

మండలంలోని రోళ్లపహాడ్ గ్రామంలోని రెబ్బెన భీమయ్య-పద్మ దంపతుల కూతురు లావణ్య కొన్ని నెలల క్రితం కమ్మరి బాపురావుకు ఇచ్చి వివాహం చేశారు. వివాహమై వారం రోజులు గడవకముందే లావణ్యను వదిలేసి వేరే అమ్మాయిని వివాహం చేసుకున్నాడు. వివాహం చేసుకున్న తర్వాత లావణ్య తనకు న్యాయం చేయాలని పోలీస్‌స్టేషన్‌ను ఆశ్రయిస్తే అప్పటి నుండి 9 నెలలు గడుస్తున్నా తనకు న్యాయం జరగకపోవడంతో మనస్తాపానికి గురై లావణ్య ఆత్మహత్య చేసుకుంది. ఇప్పటికైనా న్యాయం చేయాలని లావణ్య తల్లి పద్మ ఇంటి వద్ద నిరాహార దీక్షకు కూర్చున్నారు. దోషులకు శిక్ష పడేంతవరకు ఈ దీక్షను ఇలాగే కొనసాగిస్తానని అనడం అందరికి బాధ కలిగిస్తోంది. సంబంధిత అధికారులు వెంటనే దోషులకు శిక్షపడేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

ఉధ్యమకారుడికి పరామర్శ



నవతెలంగాణ-జైనూర్

బీఆర్ఎస్ ఉధ్యమంలో పార్టీ కార్యకర్తగా ఉధ్యమం చేసిన జామిని ఎంపీటీసీ లటపటె మాధవ్‌ను ఆదివారం బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, సిర్పూర్(టి) ఎమ్మెల్యే కోనేరు కోనప్ప, జడ్పీ చైర్‌పర్సన్ కోవలక్ష్మి, మాజీ ఎంపీ గొడం నగేష్, ఎమ్మెల్యే ఆత్రం సక్కు పరామర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైద్యులు తెలిపిన సలహాలు, సూచనలు పాటిస్తూ సరైన సమయానికి మందులు వాడాలని సూచించారు. ఆరోగ్యంపై ఎలాంటి నిర్లక్ష్యం చేయకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. అనంతరం పార్టీ తరపు నుంచి తనకు సహాయ సహకారాలు అందించేందుకు కృషి చేస్తానని భరోసా కల్పించారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కనక యాదవరావు, నాయకులు సతీష్, సర్పంచ్ మెస్రం రాహుల్, ఉప సర్పంచ్ సమాధన్ పాల్గొన్నారు.

పదిలో ఉత్తమ ప్రతిభ కనబర్చాలి

- అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్



నవతెలంగాణ-లక్షెట్టిపేట్

పదవ తరగతి వార్షిక పరీక్షల్లో విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబర్చాలని అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్ సూచించారు. ఆదివారం పట్టణంలోని మహాత్మ జ్యోతిబాపూలే గురుకుల బాలుర పాఠశాల, సాంఘీక సంక్షేమ బాలికల గురుకులం పాఠశాలతో పాటు కస్తూర్బా గాంధీ పాఠశాలల్లో పదవ తరగతి విద్యార్థులు ఉపాధ్యాయుడిగా మారి పాటలు బోధించారు. ఈ సందర్భంగా ఆయన పలు సలహాలు, సూచనలు అందజేస్తూ చదివిన ప్రతి అంశాన్ని పరీక్షల్లో వచ్చిన ప్రశ్నలకు జవాబులు రాయాలని తెలిపారు. ఉపాధ్యాయులు సంవత్సర కాలంగా పాఠ్యాంశాలు బోధించారని ఇప్పుడు పూర్తి బాధ్యత విద్యార్థులదేనని గుర్తు చేశారు. ప్రభుత్వం సైతం గురుకుల పాఠశాలలకు రూ.వేల కోట్లు కర్చు పెడుతుందని పేద విద్యార్థులంతా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు ప్రతి విద్యార్థి టెన్ జీపీఎస్ సాధించి పాఠశాలలతో పాటు తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. అనంతరం సబ్జెక్టుల్లో ప్రశ్నలు అడిగి తెలుసుకొని సంతృప్తి చెందడంతో పాటు మరికొన్ని అంశాలపై వివరించారు. ఆయన వెంట ప్రిన్సిపాల్‌లు గౌతమ్ కుమార్‌రెడ్డి, లలిత కుమారి, రజిత ఉన్నారు.

అక్రమంగా తరలిస్తున్న పశువుల పట్టివేత

నవతెలంగాణ-సిర్పూర్(టి)

కౌటాల నుండి రాయపట్నంకు పశువులను తరలిస్తున్నారనే సమాచారం మేరకు పెద్దబండ గ్రామ శివారులో వాహనాల తనిఖీ చేస్తుండగా వాహనాన్ని పట్టుకున్నట్టు ఎస్సై దీకొండ రమేష్ తెలిపారు. ఆయన వివరాల ప్రకారం.. ఆదివారం వాహనాలను తనిఖీ చేస్తుండగా మహారాష్ట్రకు చెందిన ఇద్దరు వ్యక్తులు కౌటాల సంతలో 23 పశువులను కొనుగోలు చేసి ఐచర్‌వ్యానులో ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా తరలిస్తుండగా పట్టుకున్నట్టు ఎస్సై పేర్కొన్నారు. పశువులను కాగజ్‌నగర్‌లోని గోషాలకు తరలించినట్టు, ఇద్దరిపై కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఆయన తెలిపారు.

అన్ని విధాల అండగా ఉంటాం : ఎమ్మెల్యే

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

రాష్ట్ర విశ్వబ్రాహ్మణ, విశ్వకర్మ సంఘం రాష్ట్ర యువజన విభాగం నూతనంగా అధ్యక్షుడిగా నియమితులైన కనపర్తి రవిని నియమిస్తూ తెలంగాణ రాష్ట్ర విశ్వబ్రాహ్మణ సంఘం ఉత్తర్వులు జారీ చేశారు. తెలంగాణ తొలి శాసనసభ పతి ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదనా చారి సమక్షంలో వీరికి నియామక పత్రం అందజేయడం పట్ల విశ్వబ్రాహ్మణ సంఘం హర్షం వ్యక్తం చేస్తూ ఆదివారం ఎమ్మెల్యే నివాసంలో ఎమ్మెల్యే జోగు రామన్నను కలిసి పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలియజేశారు. ఎమ్మెల్యే వీరి ఎన్నిక పట్ల హర్షం వ్యక్తం చేస్తూ ఎల్లవేళలా తమ సంఘానికి అన్ని విధాలుగా సహకరిస్తూ ఎలాంటి సమస్యలు ఉన్న తమ దృష్టికి తీసుకురావాలని తక్షణ పరిష్కారానికి కృషి చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో విశ్వ బ్రాహ్మణ సంఘం విశ్వకర్మలు పాల్గొన్నారు.



అనుదినం జనస్వరం
www.navatelangana.com
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
ఆదిలాబాద్, నిర్మల్

సోమవారం 03 ఏప్రిల్ 2023

ఎన్ఎస్ఎస్ క్యాంపుల ఏర్పాట్లపై సమావేశం

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్



ఎన్ఎస్ఎస్ క్యాంపుల ఏర్పాట్లపై ఆదివారం ప్రభుత్వ సైన్స్ డిగ్రీ కళాశాలలో కాకతీయ యూనివర్సిటీ ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ డాక్టర్ ఈసం నారాయణ ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్లతో సమావేశాన్ని నిర్వహించారు. ఇందులో భాగంగా జిల్లాలోని ఎన్ఎస్ఎస్ యూనిట్ల పరిధిలో చేసినటువంటి వివిధ కార్యక్రమాల వివరాల గురించి అడిగి తెలుసుకున్నారు. ప్రత్యేక క్యాంపుల ఏర్పాట్లకు సంబంధించి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా వివిధ ప్రోగ్రాం అధికారులు అడిగిన సందేహాలను నివృత్తి చేశారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ జిల్లా ప్రోగ్రాం అధికారి సత్యనారాయణ, కళాశాల పీఓలు డి.దయాకర్, అశ్రాఫ్ అలీ, తాంసి జూనియర్ కళాశాల పీఓ సంతోష్ కుమార్ పాల్గొన్నారు.

చలివేంద్రం ఏర్పాటు అభినందనీయం

నవతెలంగాణ-ఉట్నూర్

వేసవిలో ప్రజల దాహార్తిని తీర్చేందుకు ఉచితంగా చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమని ఎస్సై మహేష్ అన్నారు. ఆదివారం మండలంలోని గంగన్నపేట గ్రామంలోని కొత్తపల్లి నరేందర్ జ్ఞాపకార్థం కొత్తపల్లి మహేందర్ యువసేన వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎస్సై మహేశ్ విచ్చేసి చలివేంద్రాన్ని ప్రారంభించారు. వేసవికాలంలో ప్రజలకు తాగునీరు లభించక నానా తీప్పలు పడుతుంటారని ప్రజలకు తాగునీటిని ఉచితంగా అందించాలని ఆలోచన రావడం అభినందనీయమని, మునుముందు మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహించి అందరి మన్ననలు పొందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో లక్కారం మాజీ సర్పంచ్ మర్సకోల తిరుపతి, నాయకులు, గ్రామస్తులు మోతే రాజన్న, వేముల రాజన్న, సుశీల్ కుమార్, దూట రాజేశ్వర్, పోషన్న, రాజన్న, భీమయ్య ఉన్నారు.

కార్యకర్తలే పార్టీకి బలం



నవతెలంగాణ-ఇచ్చోడ

క్షేత్ర స్థాయిలో ఉన్న బీఆర్ఎస్ కార్యకర్తలే పార్టీకి బలం, బలగమని బోథ్ ఎమ్మెల్యే రాథోడ్ బాపురావు అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే నివాసంలో ఇచ్చోడ మండలానికి చెందిన బీఆర్ఎస్ కార్యకర్త ఉత్తమ్ ఇటీవల ప్రమాదవశాత్తు మృతి చెందగా పార్టీ సభ్యత్వం ద్వారా మంజూరైన ఇన్సూరెన్స్ చెక్కును ఎమ్మెల్యే రాథోడ్ బాపురావు కుటుంబ సభ్యులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీని నమ్ముకొని పని చేస్తున్న కార్యకర్తలను కడుపులో పెట్టుకొని కాపాడుకుంటామని పేర్కొన్నారు. ఆనాడు 14 ఏండ్లు కష్టపడి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించడంలో కేసీఆర్ నాయకత్వంలో కార్యకర్తలు ముందున్నారని అన్నారు. నాటి పోరాట పటిమతోని నేడు అభివృద్ధిలో బాటలో తెలంగాణ దూసుకుపోతుందని అన్నారు. ఏ కార్యకర్తకు ఆపద వచ్చిన బీఆర్ఎస్ పార్టీ అండగా నిలుస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ చైర్మెన్ అడ్డి బోజారెడ్డి, దర్మపురి గ్రామ అధ్యక్షులు దుక్రే తానాజీ పాల్గొన్నారు.

దేశంలో ధరలు పెంచే ఘనత బీజేపీదే : ఎమ్మెల్యే



నవతెలంగాణ-జైనథ్

దేశంలో ధరలు పెంచే ఘనత బీజేపీ ప్రభుత్వానిదేనని ఎమ్మెల్యే జోగు రామన్న అన్నారు. రాబోయే ఎన్నికల నేపథ్యంలో గ్రామ కమిటీలు కీలకమవుతాయని ప్రతి గ్రామంలో ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాలు చేపట్టి ప్రభుత్వ పథకాలను, అభివృద్ధి కార్యక్రమాలను ప్రతి కుటుంబంలో చర్చించుకునేలా ప్రచారం చేయాలని అన్నారు. ఆదివారం మండలంలోని పిప్పర్‌వాడ గ్రామంలో ఏర్పాటు చేసిన ఆత్మీయ సమ్మేళన కార్యక్రమానికి ఎమ్మెల్యే జోగు రామన్న ముఖ్యఅతిథిగా పాల్గొని కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రానున్న ఎన్నికల నేపథ్యంలో గ్రామ కమిటీలే కీలకమవుతాయని ప్రతి ఒక్కరూ అందుకు సంసిద్ధంగా ఉండాలని సూచించారు. 9 ఏండ్ల పాలనలో బీఆర్ఎస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలు ప్రజలకు తెలియజేయాలని అన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను ఇంటింటికి అందించిన ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వానికే దక్కుందని అన్నారు. ప్రతి గ్రామంలో బీఆర్ఎస్ గద్దెలను ఏర్పాటు చేసి జెండాలను ఎగరవేయాలని పేర్కొన్నారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం తొమ్మిదేళ్ల పాలనలో చేసింది శూన్యమని మండిపడ్డారు. ప్రజలను ఓట్లు అడిగే ముందు తాము ఏ అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారని తెలిపారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ చైర్మెన్ అడ్డి బోజారెడ్డి, ఎంపీపీ మర్సెట్టి గోవర్ధన్, మండల అధ్యక్షుడు తుమ్మల వెంకట్‌రెడ్డి, రైతు సమన్వయ సమితి జిల్లా అధ్యక్షులు రోకండ్ల రమేష్, పీఏసీఎస్ చైర్మెన్ గోవర్ధన్‌రెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మెన్ వేణు యాదవ్, నాయకులు మార్కెట్ కమిటి మాజీ చైర్మెన్ మెట్టు ప్రహ్లాద్, రైతుబంధు కోఆర్డినేటర్ లింగారెడ్డి, సర్పంచ్ నోముల సంతోష్ రెడ్డి, మండల యూత్ అధ్యక్షులు ప్రశాంత్ రెడ్డి, పలు గ్రామ సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

గిరిజనులకు తాగునీరు అందించడంలో ప్రభుత్వం విఫలం



నవతెలంగాణ-ఉట్నూర్

గిరిజన గ్రామాల్లోని గిరిజనులకు తాగునీరు అందించడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని కాంగ్రెస్ పార్టీ ఖానాపూర్ నియోజకవర్గ నాయకులు ఫుర్కి బాపురావ్ ఆరోపించారు. ఆదివారం మండలంలోని చింతకర్ర, మోతిగూడ, శివగూడా, మల్కుగూడ గ్రామాల్లో ఆయన పర్యటించారు. పర్యటనలో గ్రామస్తులతో మాట్లాడారు. సమస్యలను అడిగి తెలుసుకున్నారు. గ్రామాలకు తాగునీరు రావడం లేదని, నీళ్లు తాగడానికి ఇబ్బందులు పడుతున్నామని, గ్రామాల్లో సీసీరోడ్లు, మురికి కాలువలు లేవని గ్రామస్తులు ఆయన దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా ఫుర్కి బాపురావ్ మాట్లాడుతూ కేసీఆర్ ప్రభుత్వం ఏర్పడి రెండు దఫాలు అవుతున్నా నేటికి గిరిజన గ్రామాల్లో సమస్యలు అలాగే ఉన్నాయని తెలిపారు. కనీసం గిరిజనులకు తాగునీరు కూడా అందడం లేదని ఆరోపించారు. మీషన్ భగీరథ ద్వారా ఇంటింటికి నీరు అందిస్తున్నామని గొప్పలు చెప్పుకుంటున్న కేసీఆర్ ప్రభుత్వం ఏజెన్సీ ప్రాంతంలో గిరిజన గ్రామాల్లో తాగునీటిని అందించడంలో విఫలం అయ్యారని అన్నారు. రెండుసార్లు ప్రభుత్వం ఏర్పడినప్పటికీ గిరిజన గూడాలకు ఎలాంటి ఉపయోగం లేదని అన్నారు. గిరిజనుల సమస్యల సాధన కోసం ఉద్యమించేందుకు కాంగ్రెస్ పార్టీ ఎప్పుడు అండగా ఉంటుందన్నారు. ఆయన వెంట ఆయా గ్రామాల పటేళ్లు, గ్రామస్తులు, పార్టీ నాయకులు ఉన్నారు.

కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు

నవతెలంగాణ-సిరికొండ



మండల కేంద్రంలోని మసీద్‌లో ఆదివారం కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందును ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా హాజరైన టీపీసీసీ సభ్యులు ఆడే గజేందర్ ముస్లింలతో పాటు ప్రార్థనలు చేశారు. అనంతరం వారితో పాటు ఇఫ్తార్ విందులో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు షేక్ హిమామ్, మైనార్టీ చైర్మెన్ రంజాన్ పాల్గొన్నారు.

ప్రయాణాలు ఇలా...

ప్రమాదాల నివారణ ఎలా....?

నవతెలంగాణ-ఖానాపూర్ రూరల్



మరణాల్లో రోడ్డు ప్రమాదాలే అధిక శాతం సంభవిస్తున్నట్టు ప్రభుత్వ లెక్కలు చెబుతున్నాయి. రోడ్డు ప్రమాదాల నివారణలో సంబంధిత అధికారుల నిర్లక్ష్యం కొట్టొచ్చినట్టు కనిపిస్తోంది. వాటి నివారణకు చర్యలు తీసుకోకుండా వ్యవహరించడంతో వాహనదారులు ఇష్టం వచ్చినట్టు వాహనాలు నడుపుతూ, ప్రయాణాలు చేస్తున్నారు. అడిగే వారు లేకపోవడంతో పరిమితికి మించి ప్రయాణం చేస్తున్నారు. వాహనాల తయారీ కంపెనీలు నిర్దేశించిన సామర్థ్యాలకు మించి బరువులతో పాటు మనుషులను చేరవేస్తున్నారు. సంబంధిత శాఖ అధికారులు చూసి చూడనట్టు వదిలేయడం ఫలితంగా రోడ్డు ప్రమాదాలు నివారించలేకపోతున్నామని విశ్లేషకులు పేర్కొంటున్నారు. ఖానాపూర్ మున్సిపాలిటీ ఇప్పుడిప్పుడు అభివృద్ధి చెందుతుంది. నిత్యం వందల సంఖ్యలో బారీ వాహనాలు, ద్విచక్రవాహనాలు, ఆటోలు, కార్లు రాకపోకలు జరుగుతున్నాయని, వాటిని పర్యావేక్షించాల్సి అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో తరుచూ ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయని పట్టణ వాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఖానాపూర్ శివారులోని బాధనకుర్తి గ్రామానికి ఇరువైపులా ఉన్న గోదావరిపై వంతెన నిర్మాణంతో ఈ ప్రాంతానికి వాహనాల రాకపోకలు పెరిగాయి. వాహనదారులు నిబంధనలను ఉల్లంఘించి నడుపుతున్నప్పటికీ, వాటిని పర్యవేక్షించకుండా అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సరియైన ధృవపత్రాలు లేక నిబంధనలు ఉల్లఘించిన వాహనదారులపై కఠిన చర్యలు తీసుకోవాలని, ప్రమాదాల నివారణకు కృషి చేయాలని కోరుతున్నారు.

ప్రమాదాల నివారణకు అధికారుల పాత్ర కీలకం

గడ్డం కిషన్‌రెడ్డి వ్యాపారి



రోడ్డు ప్రమాదాలు నివారణకు అధికారుల పాత్ర కీలకం. రోడ్డు నిబంధనలను అతిక్రమించిన వాహన యజమానులపై, వాహనచోదకులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి. అపుడే ప్రమాదాలను నివారించగలుగుతాం.

ఎప్పటికప్పుడు వాహనాలను తనిఖీ చేస్తున్నాం

నారాయణ నాయక్ సీఐ



వాహన సామర్థ్యాలను ఎప్పటికప్పుడు తనిఖీలు చేస్తున్నాం. నిబంధనలను అతిక్రమించిన చోదకులతో పాటు వాహన యజమానులపై అపరాధ రుసుములు వేస్తున్నాం. ప్రమాదాల నివారణకు కృషి చేస్తున్నాం.





మహనీయుల చరిత్రను భావితరాలకు అందిస్తోంది

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్



మహనీయుల చరిత్రను భావితరాలకు అందజేయాలనే ఉద్దేశంతో ప్రభుత్వం జయంతి, వర్ధంతి వేడుకలను అధికారికంగా నిర్వహిస్తున్నదని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ పీఎస్ అన్నారు. ఆదివారం స్థానిక బీసీ స్టడీ సర్కిల్‌లో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతి సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొన్నారు. ముందుగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ సేవలు స్మరించుకుంటూ వారి ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అన్నారు. జయంతి, వర్ధంతి సందర్భంగా మహనీయుల ఆశయాలను, త్యాగాలను, పోరాటాలను గుర్తుచేసుకోవడం జరుగుతుందని అన్నారు. ప్రభుత్వం గొర్రెలు, చేపల పంపిణీ వంటి కార్యక్రమాలను నిర్వహిస్తుందని, రజక, నాయి బ్రాహ్మణులకు విద్యుత్ సరఫరాలో కొన్ని యూనిట్ల వరకు సబ్సిడీ కల్పించడం జరుగుతుందని అన్నారు. నిరుపేదలైన లబ్దిదారులకు సంక్షేమ ఫలాలు అందేవిధంగా జిల్లా యంత్రాంగం తరపున కృషి చేయడం జరుగుతుందని అన్నారు. ప్రభుత్వం నిరుద్యోగులకు సంక్షేమ శాఖల ద్వారా గ్రూప్స్, పోలీస్ నియామకాల కొరకు స్టడీ సర్కిల్‌ల ద్వారా ఉచిత శిక్షణను అందించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా బీసీ సంక్షేమ అధికారి రాజలింగం, బీసీ స్టడీ సర్కిల్ డైరెక్టర్ ప్రవీణ్, కౌన్సిలర్ శ్రీనివాస్ గౌడ, వివిధ కుల సంఘాల నాయకులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు భూమిపూజ



నవతెలంగాణ-తలమడుగు

ఎస్టీ, ఎస్డీఎఫ్ నిధులతో ఝరి, పూనగూడ గ్రామం నుండి కొండపైనున్న రత్నాపూర్ గ్రామం వరకు బీటీ రోడ్డు నిర్మాణంతో పాటు వంతెనకు రూ.4 కోట్ల వ్యయంతో నిర్మాణం చేపడుతున్న అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే రాథోడ్ బాపురావు ఆదివారం భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మారుమూల గిరిజన ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సారించి అభివృద్ధి చేస్తున్నామని అన్నారు. పోరాడి సాధించి తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్దే ధ్యేయంగా సీఎం కేసీఆర్ కృషి చేస్తున్నారని అన్నారు. రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని అన్నారు. జల్, జంగల్, జమీన్ అనే నినాదంతో ముందుకు వెళ్లిన కుమురం భీమ్ గొప్ప పోరాట యోధుడిగా గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధిని చూసి పక్క మహారాష్ట్ర ప్రజలు తెలంగాణ రాష్ట్రంలో కలపండని సీఎంకు లేఖల ద్వారా తెలియజేశారని అన్నారు. దళిత బస్తీ, దళితబంధు, రైతుబీమా, ఉచిత విద్యుత్, కళ్యాణలక్ష్మి అసరా పింఛన్, వికలాంగులకు, ఒంటరి మహిళలకు, వితంతువులకు వివిధ రకాల పెన్షన్లు అందజేస్తున్నామని అన్నారు. సీఎం కేసీఆర్ చేస్తున్న అభివృద్ధి పనులను చూసి ఓర్వలేక కొన్ని పార్టీల నాయకులు ఆరోపణలు చేస్తున్నారని అన్నారు. కొండపై ఉన్న రత్నాపూర్ గ్రామానికి మిషన్ భగీరథ ద్వారా తాగునీరు అందిస్తున్నామనీ ఈ విషయం సీఎం కేసీఆర్ అసెంబ్లీలో తెలియజేశారని అన్నారు. గ్రామస్తులు గ్రామ సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా విడతల వారీగా అభివృద్ధి పనులు మంజూరు చేస్తానని అన్నారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పెందూర్ రమాబాయి, మాజీ ఎస్సీ, ఎస్టీ, కమిషన్ మహిళా నాయకురాలు నీలబాయి, ఎంపీటీసీ చంటి, మండల కన్వీనర్ తోట వెంకటేష్, బోథ్ నియోజకవర్గ అధికార ప్రతినిధి మెట్టె కిరణ్ కుమార్, డీసీసీ డైరెక్టర్ వనమాల, మార్కెట్ కమిటీ డైరెక్టర్ లలితబాయి, పీఏసీఎస్ చైర్మెన్ శ్రీనివాసరెడ్డి, బీఆర్ఎస్ నాయకులు శ్రీనివాస్‌రెడ్డి, గంగాధర్, వెంకట్ రెడ్డి, ఆశన్న యాదవ్, పెందూరు మాధవరావు, ప్రకాష్, సునీత, పల్లవి పలువురు పాల్గొన్నారు.

పది పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి

నవతెలంగాణ-నార్నూర్

పదో తరగతి వార్షిక పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తయినట్లు ఆదివారం ఎంఈఓ ఆశన్న ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఉమ్మడి మండలంలో మూడు పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. నార్నూర్ మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాల పరీక్ష కేంద్రంలో 185, తాడిహత్నూర్ జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాల పరీక్ష కేంద్రంలో 176, అదేవిధంగా గాదిగూడ మండల కేంద్రంలోని ఆశ్రమ పాఠశాల పరీక్ష కేంద్రంలో 107, మొత్తం 468 మంది విద్యార్థులు పరీక్షలు రాస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులకు పరీక్ష కేంద్రంలో సమస్యలు లేకుండా పకడ్బందీ గా పరీక్షలు నిర్వహిస్తామని తెలిపారు. విద్యార్థులు పరీక్ష కేంద్రానికి అరగంట ముందే చేరుకోవాలని సూచించారు.

ముధోల్ : పది పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఎంఈఓ జి. మైసాజి అన్నారు. ముధోల్, బాసర మండలాల్లోని పరీక్ష కేంద్రాల్లో విద్యార్థులకు ఇబ్బంది లేకుండా అన్ని రకాల ఏర్పాట్లు పూర్తి చేశామని అన్నారు. ముధోల్ మండలంలో 720 విద్యార్థుల కొరకు నాలుగు పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఆశ్రమ ఉన్నత పాఠశాల, ప్రభుత్వ ఉన్నత పాఠశాల, రబింద్రా ఉన్నత పాఠశాలతో పాటు అష్ట గ్రామంలోని ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేయడం జరిగిందని వివరించారు. అదేవిధంగా బాసర మండలంలోని 280 మంది విద్యార్థులకు ప్రభుత్వ ఉన్నత పాఠశాల, నాగభూషణం విద్యాలయంలో పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేశామన్నారు. ఉదయం 9:30 గంటల నుండి 12:50 గంటల వరకు పరీక్ష జరుగుతుందన్నారు. పరీక్షా కేంద్రాల్లో విద్యార్థుల కొరకు తాగునీరు, ఎండ వేడిమి నుండి ఉపశమనం కలిగించడంలో భాగంగా ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచామని అన్నారు. విద్యార్థులు సమయానికి పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలని కోరారు.

మరమ్మతులకు నోచుకోని అంబులెన్స్



నవతెలంగాణ-బాసర

మండల కేంద్రంలోని అంబులెన్స్ మరమ్మతులకు నోచుకోవడం లేదు. గత వారం రోజులుగా ఆస్పత్రి ఆవరణలోనే నిలిచిపోయింది. దీంతో వారం రోజులుగా అంబులెన్స్ సేవలు మండల ప్రజలకు అందడం లేదు. వారం రోజుల కింద జరిగిన రోడ్డు ప్రమాదంలో అంబులెన్స్ ముందుభాగం దెబ్బతిన్నది. దానిని ఆస్పత్రికి తీసుకువచ్చి అంబులెన్స్‌పై బట్ట కప్పి ఉంచారు. అధికారుల నిర్లక్ష్యం కారణంగా మరమ్మతులకు నోచుకోవడం లేదని పలువురు ఆరోపిస్తున్నారు. దీంతో అత్యవసర సేవలు నిలిచి పోవడంతో మండల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రాష్ట్ర ఆర్థిక, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీశ్‌రావు గత సంవత్సరం బాసర పర్యటనలో మండల వాసుల కోరిక మేరకు అంబులెన్స్‌ను మంజూరు చేశారు. ఈ అంబులెన్స్‌లో ఆక్సిజన్ సదుపాయం లేకపోయినప్పటికీ అంబులెన్స్ ద్వారానే పలువురిని అత్యవసర సమయాలలో నిజామాబాద్, బైంసా ఏరియా ఆస్పత్రికి మెరుగైన వైద్యం కోసం తరలించేందుకు ఉపయోగ పడుతుందని అన్నారు. వైద్యారోగ్యశాఖ అధికారులు ఇప్పటి వరకు అంబులెన్స్ దృష్టి పెట్టడం లేదని పలువురు ఆరోపిస్తున్నారు. ఎదైనా ప్రమాదం జరిగితే అంబులెన్స్ అందుబాటులో లేక పోతే ఎలా అని ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి అంబులెన్స్‌కు మరమ్మతులు నిర్వహించి ఆక్సిజన్, ఇతర సౌకర్యాలు కల్పించి అందుబాటులో ఉంచాలని మండల వాసులు కోరుతున్నారు.

పరీక్ష ప్యాడ్, పెన్నుల పంపిణీ

నవతెలంగాణ-బేల

మండలంలోని ఆశ్రమ ఉన్నత బాలికల పాఠశాల చాంద్‌పెల్లిలో పదో తరగతి చదువుతున్న 27 మంది విద్యార్థులకు సర్పంచ్ కోరంగే జంగ్ శావ్ ఆధ్వర్యంలో పరీక్ష ప్యాడ్‌లు, పెన్నులు, పెన్సిల్‌లను ఆదివారం అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు బోజన్న, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

అన్నదాన సత్రంలో ఆలయ ఈఓ తనిఖీలు



నవతెలంగాణ-బాసర

సరస్వతి దేవి అమ్మవారి అన్నదాన సత్రంలో ఆదివారం ఆలయ ఈఓ విజయరామరావు తనిఖీలు చేశారు. భక్తుల కోసం ఆలయ అన్నదాన సత్రంలో వండిన ఆహార పదార్థాలను పరిశీలించారు. భక్తులకు నాణ్యమైన ఆహారాన్ని అందించాలని, భక్తులు, సిబ్బంది శుభ్రత పాటించేలా చర్యలు తీసుకోవాలని అన్నదాన ఇన్‌చార్జి అధికారి నారాయణ పటేల్‌కు సూచించారు. ఎంత మంది భక్తులకు ప్రతి రోజు అమ్మవారి ప్రసాదాన్ని అందిస్తున్నారని, అన్నదాన సత్రానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని ఈఓ సూచించారు. వీరి వెంట ఆలయ ఏఈఓ సుదర్శన్ గౌడ్ ఉన్నారు.

పీఆర్సీ కమిషన్‌ను వెంటనే నియమించాలి



నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

పీఆర్సీ కమిషన్‌ను వెంటనే నియమించాలని ఎస్టీయూటీఎస్ రాష్ట్ర అధ్యక్షులు జి.సదానందంగౌడ్ అన్నారు. 2023 జూలై నెల నుండి కొత్త పీఆర్సీని ఉపాధ్యాయ, ఉద్యోగులకు వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆదివారం జిల్లా కేంద్రంలోని సంఘ భవనంలో ఏర్పాటు చేసిన ఆదిలాబాద్ జిల్లా శాఖ ప్రథమ కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి జిల్లా అధ్యక్షులు జాదవ్ అశోక్ కుమార్ అధ్యక్షత వహించగా, జిల్లా ప్రధాన కార్యదర్శి మూగ శ్రీనివాస్ నివేదికను అందజేశారు. ఆర్థిక కార్యదర్శి మనోహర్ ఆర్థిక నివేదికను అందజేశారు. ఈ సందర్భంగా సదానందంగౌడ్ మాట్లాడుతూ ప్రస్తుత సెలవులలో ప్రభుత్వం జారీ చేసిన షెడ్యూల్ ప్రకారమే ఉపాధ్యాయుల బదిలీలు పదోన్నతులను నిర్వహించాలని అన్నారు. సీపీఎస్‌ను రద్దుపరిచి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని అన్నారు. 317 జీవో ద్వారా ప్రభావితమైనటువంటి భార్యాభర్తలను వారి సొంత జిల్లాలకు బదిలీ చేయాలని అన్నారు. ఉపాధ్యాయుల అన్ని రకాల పెండింగ్ బిల్లులను సత్వరమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. గిరిజన సంక్షేమ శాఖలో ఉన్నతీకరించబడిన ఉన్నత పాఠశాలలో స్కూల్ అసిస్టెంట్ పోస్టులను మంజూరు చేయాలని అన్నారు. అలాగే వీరికి కూడా వెంటనే బదిలీలు పదోన్నతులను చేపట్టాలని అన్నారు. పాఠశాలలు ప్రారంభమయ్యే నాటికి విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు అందేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు బెజ్జంకి రవీంద్ర, రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శి పుప్పాల నరేందర్, రాష్ట్ర కార్యదర్శి ఏం రాజు, జిల్లా పూర్వాధ్యక్షులు చిలుక విలాస్, వివిధ మండలాల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పాల్గొన్నారు.

బీజేపీ మండల మహిళ మోర్చ అధ్యక్షురాలిగా రాజుల లక్ష్మి

నవతెలంగాణ-దిలావర్‌పూర్

బీజేపీ మండల మహిళా మోర్చ అధ్యక్షురాలుగా రాజుల లక్ష్మిని నియమించినట్లు ఆదివారం బీజేపీ మండల అధ్యక్షుడు పీసరి శైలేష్ తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నాపై నమ్మకంతో బీజేపీ నాయకులు మహిళ అధ్యక్ష పదవిని అప్పగించినందుకు మండలంలో ఎల్లవేళలా పార్టీ అభివృద్ధికి నా వంతు కృషి చేస్తానని అన్నారు. పార్టీ అప్పగించిన బాధ్యతలను నెరవేరుస్తానని పేర్కొన్నారు. అధ్యక్ష పదవిని అప్పగించిన బీజేపీ నాయకులకు ధన్యవాదాలు తెలిపారు.

అనుదినం జనస్వరం
www.navatelangana.com
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
మంచిర్యాల
కుమురం భీం-ఆసిఫాబాద్
సోమవారం 03 ఏప్రిల్ 2023

మండలకేంద్రంలో చలివేంద్రం ప్రారంభం

నవతెలంగాణ-జైనూర్



ప్రయాణికుల దాహార్తి తీర్చేందుకే మండలకేంద్రంలో చలివేంద్రం ప్రారంభించినట్టు డీఎస్పీ శ్రీనివాస్ తెలిపారు. ఆదివారం మండలకేంద్రంలోని కుమురంభీం చౌరస్తా వద్ద పోలీసులు మీకోసం కార్యక్రమంలో భాగంగా స్థానిక పోలీసులు ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద ప్రజలు, ప్రయాణికులు నిత్యం రాకపోకలు కొనసాగిస్తుంటారని, వారి దాహార్తి తీర్చేందుకు చలివేంద్రం ఏర్పాటు చేశామన్నారు. కార్యక్రమంలో సీఐ రామకృష్ణ, ఎస్సై మధూకర్ పాల్గొన్నారు.

పోలీసుల ఆధ్వర్యంలో హనుమాన్ భక్తులకు అన్నదానం

నవతెలంగాణ-కౌటాల



హనుమాన్ దీక్ష స్వాములకు సీఐ సాదిక్‌పాషా, ఎస్సై ప్రవీన్‌కుమార్ ఆధ్వర్యంలో ఆదివారం అన్నదానం చేశారు. మండలంలోని గుడ్లబోరి హనుమాన్ ఆలయంలో స్వాములకు అన్నదానం ఏర్పాటుచేశారు. భిన్నత్వంలో ఏకత్వం మన దేశ విశిష్టత కులమతాలకు అతీతంగా కలిసి ఉండడం సహజ లక్షణమని, నిత్యం తీరిక లేకుండా సమస్యల పరిష్కారం కోసం పనిచేసే పోలీసులు తమ విధులను కొద్దిసేపు ప్రక్కన పెట్టి పవిత్ర రంజాన్ మాసంలో ముస్లిం అయిఉండి కౌటాల సీఐ సాదిక్‌పాషా హనుమాన్ మాలధారణ స్వాములకు తమ తరపున భిక్ష(భోజనం) ఏర్పాటుచేసి మతసామరస్యం చాటుకున్నారు.

గుడిపేట్‌లోనే మెడికల్ కాలేజీ..?



నవతెలంగాణ-హాజీపూర్

హాజీపూర్ మండలంలోని గుడిపేట్‌లోనే మెడికల్ కాలేజీ నిర్మించనున్నట్లు తెలుస్తోంది. ఆదివారం కలెక్టర్ బాదావత్ సంతోష్ గుడిపేట్ లోని హార్టికల్చర్ నర్సరీ లోని స్థలాన్ని పరిశీలించారు. ప్రస్తుతం జిల్లాకు కేటాయించిన మెడికల్ కాలేజీ జిల్లా కేంద్రంలోని మార్కెట్ కమిటీ గోదాముల్లో ఏర్పాటు చేసిన తాత్కాలిక భవనాల్లో నడుస్తోంది. శాశ్వత మెడికల్ కాలేజీ నిర్మాణం కోసం జిల్లా కేంద్రంలోని భూదాన్ భూములను, సాయి కుంటలోని ప్రభుత్వ భూమిని, జైపూర్ మండలం ఇందారం లోని ప్రభుత్వ భూమిని గుర్తించిన గత కలెక్టర్ భారతి హోళీకేరి నివేదికను మెడికల్ బోర్డుకు పపించారు. మెడికల్ బోర్డ్ ఆ మూడు స్థలాలను రిజెక్ట్ చేసినట్లు ప్రచారం జరుగుతోంది గతంలో కూడా గుడిపేట్ నర్సరీని పరిశీలించారు. కానీ రోడ్డు చిన్నగా వున్నదని జిల్లా కేంద్రానికి దూరంలో వుంటదనే కారణంతో అధికారులు మెడికల్ బోర్డ్ కు పంపలేక పోయారు. ఇప్పుడు జాతీయ రహదారి 63 నాలుగు వరుసల రహదారి నిర్మాణానికి పనులు సాగుతున్నాయి. ఇది పూర్తయితే జిల్లా కేంద్రానికి కేవలం 10 నిమిషాలలో చేరుకొనే అవకాశం ఉంటుంది. అందుకనే కలెక్టర్ హుటా హుటిన గుడిపెట్‌లోని నర్సరీ భూమిని పరిశీలించారని తెలుస్తోంది. వెంటనే రెవెన్యూ సిబ్బంది స్థలాన్ని ట్రాక్టర్లతో చదును చేయించారు. కాగా ఒకటి రెండు రోజుల్లో గుడిపెట్‌లో మెడికల్ కాలేజీ ఏర్పాటు ప్రకటన వుంటుందని చర్చ సాగుతోంది.

డీహెచ్‌పీఎస్ రాష్ట్ర సమితి సభ్యునికి సన్మానం

నవతెలంగాణ-రామకష్టాపూర్

మార్చి 31న హైదరాబాద్‌లోని ఉస్మానియా యూనివర్శిటీలో జరిగిన డిహెచ్‌పీఎస్ ప్రథమ మహాసభలో పట్టణానికి చెందిన సీపీఐ సభ్యులు నక్క వెంకటస్వామిని రాష్ట్ర సమితి సభ్యునిగా ఎన్నుకున్నారు. ఈ సంధర్భంగా ఆదివారం సీపీఐ పట్టణ సమితి అధ్వర్యంలో నక్క వెంకటస్వామిని సీపీఐ జిల్లా కార్యదర్శి రామడుగు లక్ష్మణ్, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు ఎండీ అక్బర్ అలీలు ఘనంగా సన్మానించారు. ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ దళితుల పట్ల పాలక వర్గాలు అనుసరిస్తున్న విధి విధానాలు దళిత హక్కుల కోసం పోరాటం చేయడానికి దళితహక్కుల పోరాట సమితిని ఏర్పాటు చేసి నిరంతరం దళిత హక్కుల కోసం దళితుల అభ్యున్నతి కోసం దళితులపై జరుగుతున్న దాడులకు వ్యతిరేకంగా పోరాటం చేస్తోందని అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ పట్టణ కార్యదర్శి మిట్టపెల్లి శ్రీనివాస్, జిల్లా సమితి సభ్యులు కాదండీ సాంబయ్య, సీపీఐ నాయకులు ఎగుడా మొండి, దుర్గం దేవదాస్, ఏఐవైఎఫ్ నాయకులు కట్ల రమేశ్ ముతుకుల రాజు, రాష్ట్ర సమితి సభ్యులు మామిడి గోపి పాల్గొన్నారు.

సీపీఐలో పలువురి చేరక

నవతెలంగాణ-తాండూర్

బెల్లంపల్లి పట్టణంలోని గంగారాంనగర్ కు చెందిన 50 మంది సీపీఐలో చేరినట్లు బెల్లంపల్లి నియోజకవర్గ కార్యదర్శి రేగుంట చంద్రశేఖర్ తెలిపారు. పేదల కోసం పనిచేస్తున్న సీపీఐ విప్లవ భావాలకు ఆకర్షితులై పార్టీలోచేరినట్లు తెలిపారు. నూతనంగా శాఖ కార్యదర్శిగా దురిశెట్టి సంతోష్, సహాయ కార్యదర్శిగా బన్న గంగారం, కోశాధికారిగా ఇప్ప రమేష్‌ను నియమించారు. కార్యక్రమంలో రాష్ట్ర సమితి సభ్యులు పూర్ణిమ, పట్టణ కార్యదర్శి శ్రీధర్, జిల్లా సమితి సభ్యులు గుండా చంద్ర మాణిక్యం, బొంతల లక్ష్మీనారాయణ, సోనీ, తిలక్, సుదర్శన్ పాల్గొన్నారు.

వైభవంగా హనుమాన్ శోభాయాత్ర

నవతెలంగాణ-ఆసిఫాబాద్

జిల్లా కేంద్రంలోని కేస్లాపూర్ వీరాంజనేయస్వామి ఆలయంలో ఈ నెల ఆరో తేదీన నిర్వహించనున్న హనుమాన్ జయంతి పురస్కరించుకొని ఆదివారం జిల్లా కేంద్రంలోని ప్రధాన వీధుల గుండా హనుమాన్ శోభాయాత్ర నిర్వహించారు. శోభాయాత్రతో వీధులన్నీ హనుమాన్ నామస్మరణతో మారుమోగాయి. భక్తులు, ఆలయ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన శోభాయాత్ర జిల్లా కేంద్రంలోని ఆలయాల గుండా వెళ్తూ ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అంతకుముందు శోభాయాత్రను జిల్లా పరిషత్ చైర్పర్సన్ కోవలక్ష్మి, ఎమ్మెల్యే ఆత్రం సక్కులు కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. పూజారులు శిరీష్ శర్మ ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులతో కలిసి కొంత దూరం శోభాయాత్రలో బయలుదేరి నృత్యం చేశారు. కార్యక్రమంలో జడ్పీటీసీ అరిగెల నాగేశ్వర్‌రావు, బీజేపీ నాయకుడు విశాల్ బీఆర్ఎస్ నాయకులు చిలువేరు వెంకన్న గుండా వెంకన్న, కార్తీక్, శ్రీనివాస్ హనుమాన్ మాలదారులు, భక్తులు పాల్గొన్నారు.

ఐదుగురు పేకాటరాయళ్లపై కేసు నమోదు

నవతెలంగాణ-బెజ్జూర్

మండలకేంద్రంలో శనివారం రాత్రి ఐదుగురు పేకాటరాయళ్లను పట్టుకొని కేసు నమోదుచేసినట్టు ఎస్సై వెంకటేశ్ తెలిపారు. బెజ్జూర్ గ్రామానికి చెందిన గోగునూరి ఊషన్న, జంగిటి శివ, విజయ్‌కుమార్, కొత్రంగి బాబురావు, చిన్నసిద్దాపూర్ గ్రామానికి చెందిన నికూరి కోటేశ్ పేకాట ఆడుతున్నారనే పక్కా సమాచారం మేరకు పట్టుకొని కేసు నమోదుచేసినట్టు తెలిపారు. వారి వద్ద నుండి రూ.1350 స్వాధీనం చేసుకున్నట్టు పేర్కొన్నారు.

రేపు జాబ్‌మేళా

నవతెలంగాణ-కాగజ్‌నగర్

కాగజ్‌నగర్‌లోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఈ నెల నాలుగున జాబ్‌మేళా నిర్వహించనున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ డి.లక్ష్మీనరసింహం తెలిపారు. ద ట్రైమ్స్ ప్రో ఆధ్వర్యంలో ఐసీఐసీఐ బ్యాంకులలో రిలేషన్‌షిప్ మేనేజర్ ఉద్యోగాల కోసం డిగ్రీ ఉత్తీర్ణులైన అభ్యర్థుల కోసం ఈ జాబ్‌మేళా నిర్వహించనున్నట్లు తెలిపారు. డిగ్రీలో 50 శాతం మార్కులు కలిగి, 26 ఏళ్ల లోపు వారు ఒరిజినల్ ధృవీకరణ పత్రాలతో ఉదయం పదిన్నరకు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో హాజరు కావాలని, పూర్తి వివరాలకు 7893922966 నెంబర్‌లో సంప్రదించాలని సూచించారు.

జిల్లా చెస్ అసోసియేషన్ కార్యవర్గం ఎన్నిక

నవతెలంగాణ-రెబ్బెన

కుమురంభీం జిల్లా చెస్ అసోసియేషన్ జిల్లా కార్యవర్గాన్ని ఎన్నుకున్నట్టు ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా చెస్ అభివృద్ధి చైర్మన్ కనకయ్య తెలిపారు. ఆదివారం మండలంలోని గోలేటిలో సింగరేణి ఉన్నత పాఠశాలలో సమావేశం నిర్వహించారు. జిల్లా అధ్యక్షుడిగా కోట సుధాకర్, ఉపాధ్యక్షులుగా బోగె ఉపేందర్, ఇవామన్, ఎ.భాస్కర్, బి.గంగాధర్, ప్రధాన కార్యదర్శిగా సామిల్ల సంపత్‌కుమార్, ఆర్గనైజింగ్ సెక్రటరీగా ఐ.సమ్మయ్య, జాయింట్ సెక్రటరీగా ఎ.నరేష్, కోశాధికారిగా కుమ్మరి మల్లేష్, ఎగ్జిక్యూటివ్ మెంబర్‌గా ఎల్.హరిలాల్, ఎండీ తాజొద్దీన్, నియపురం తిరుపతి, పి.తిరుపతిలను ఎన్నుకున్నారు.

అభివృద్ధికి చిరునామా..గోపాల్‌నగర్ పంచాయతీ

నవతెలంగాణ-తాండూర్

గ్రామస్తుల సహకారం.. అధికారుల శ్రమ..ప్రజాప్రతినిధుల కృషి కారణంగా అభివృద్ధిలో మేటిగా నిలిచింది గోపాల్‌నగర్ గ్రామం. తొమ్మిది సామాజిక అంశాల్లో శ్రద్ధ వహించి తూచ తప్పక పాటిస్తూ అభివృద్ధిలో పథకంలో నడిచినందుకు దీన్‌దయాల్ ఉపాధ్యాయ వికాస్ పురస్కారాల్లో సముచిత స్థానం దక్కించుకుంది. జిల్లాలో మూడో స్థానం సాధించి శభాష్ అనిపించుకుంది. ఈ పురస్కారం లభించినందుకు గాను సర్పంచ్ గజ్జల బక్కమ్మ, పంచాయతీ కార్యదర్శి వసంతలను జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ సన్మానించారు.

అవార్డు వరించింది ఇలా

ప్రజలు అధికారుల సమన్వయంతో పంచాయితీలో అనేక అభివృద్ధి పనులు చేపట్టి ప్రగతి సాధించారు. దారిద్ర్యరేఖకు దిగువనున్న కుటుంబాలకు ఆర్థికస్థితి కలిగించే విధంగా గ్రామంలోని కూలీలకు ఉపాధి హామీ వంద రోజులు పని కల్పించారు. భూగర్భ జలాలు పెంపొందించే విధంగా కృషి చేశారు.పంచాయతీలో నీటి కుంటల నిర్మాణంతో నీరు నిలిచేలా చర్యలు చేపట్టారు. పంచాయతీలోని ప్రతి వార్డులో రూ.కోటి నిధులతో సీసీ రోడ్ల నిర్మాణం చేపట్టారు. పంచాయతీలో ప్రభుత్వ ఆరోగ్య సేవలను సక్రమంగా అందేలా ఏఎన్ఎం, ఆశా కార్యకర్తలు కృషిచేశారు. పిల్లలను విద్యావంతులుగా తీర్చిదిద్దేందుకు మన ఊరు మనబడి ప్రణాళికలో భాగంగా రూ.20 లక్షల వ్యయంతో అత్యున్నతమైన సౌకర్యాలు గల పాఠశాలలను రాష్ట్రంలోనే మొట్టమొదట నిర్మించారు. బడి ఈడు పిల్లలు బడిలోనే ఉండేవిధంగా విద్యా సౌకర్యాలను పెంపొందించారు. పచ్చదనం పరిశుభ్రతకు ప్రాధాన్యతనిస్తూ పల్లె ప్రకృతి వనాలను ఏర్పాటు చేయడం, మొక్కల పెంపకం, నర్సరీ పనుల నిర్వహణ, సంరక్షణలో బాధ్యతాయుతంగా వ్యవహరిస్తూ పచ్చదనాన్ని పెంపొందిస్తున్నారు. సాంఘిక భద్రతతో పాటు మహిళా సంఘాల అభివృద్ధికి ప్రోత్సాహాన్ని అందిస్తున్నారు. సర్పంచ్ గజ్జల బక్కమ్మ, పంచాయితీ కార్యదర్శి వసంత, ఉప సర్పంచ్ మొండిగ కౌసల్య సమిష్టి కృషిని గుర్తించిన ప్రభుత్వం గోపాల్ నగర్‌ను ఉత్తమ పంచాయతీగా గుర్తించింది.



- పురస్కారాల్లో మూడో స్థానంలో నిలిచిన గ్రామం



పురస్కారం రావడం ఆనందంగా ఉంది

వసంత, పంచాయతీ కార్యదర్శి



గోపాల్‌నగర్ పంచాయతీకి జిల్లా స్థాయిలో పురస్కారం రావడం ఆనందంగా ఉంది. ఇదే స్ఫూర్తితో రాబోవు రోజుల్లో పంచాయతీ అభివృద్ధికి మరింత కృషిచేస్తాం. పంచాయతీ అభివృద్ధికి సహకరించిన జిల్లా, మండల అధికారులు, నాయకులకు కృతజ్ఞతలు.

ప్రజల సహకారంతోనే అభివృద్ధి

గజ్జల బక్కమ్మ, గ్రామ సర్పంచ్



ప్రజలు, అధికారుల సహకారంతో అభివృద్ధి సాధిస్తున్నాం. ప్రభుత్వం అందించే ప్రతి పథకాన్ని, సౌకర్యాలను ఉపయోగించుకొని పంచాయతీ అభివృద్ధి కొనసాగిస్తున్నాం. రాజకీయాలకతీతంగా సమిష్టి కృషితోనే ఇది సాధ్యమైంది. పంచాయతీ అభివృద్ధికి సహకరిస్తున్న జిల్లా, మండల అధికారులు, నాయకులకు కృతజ్ఞతలు. అందరి సహకారంతో మరింత ముందుకు సాగుతాం.

సర్వాయి పాపన్న ఆశయాలను కొనసాగిద్దాం

- జడ్పీ చైర్‌పర్సన్ కోవలక్ష్మి

నవతెలంగాణ-ఆసిఫాబాద్

సర్దార్ సర్వాయి పాపన్న ఆశయాలను కొనసాగించాలని జడ్పీ చైర్‌పర్సన్ కోవలక్ష్మి అన్నారు. జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్‌లో బీసీ సంక్షేమ శాఖ జిల్లా అధికారి సత్యనారాయణరెడ్డి అధ్యక్షతన నిర్వహించిన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతి వేడుకలకు కలెక్టర్ బొర్కాడే హేమంత్, ఎమ్మెల్యే ఆత్రం సక్కు, అదనపు కలెక్టర్లు చాహత్ బాజ్‌పాయి, రాజేశంలతో కలిసి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ముందుగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్లు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సర్దార్ సర్వాయి పాపన్న ఆశయాలను ప్రతి ఒక్కరు కొనసాగించాలన్నారు. ఆనాటి జమీందారులకు వ్యతిరేకంగా పోరాటం చేసిన గొప్ప వ్యక్తి అన్నారు. భువనగిరి కోటపై దాడి చేయడంతో పాటు పాలకుల దాస్టీకాలను తరిమికొట్టాడని గుర్తు చేశారు. గౌడ కులస్తుల సంక్షేమానికి అవసరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఎమ్మెల్యే ఆత్రం సక్కు మాట్లాడుతూ బహుజన వర్గాల అభివృద్ధికి సర్దార్ సర్వాయి పాపన్న ఎనలేని కృషి చేశారని అన్నారు. కార్యక్రమంలో జడ్పీటీసీ అరిగెల నాగేశ్వరరావు, ఎంపీపీ మల్లికార్జున్, మాజీ ఎంపీపీ బాలేష్‌గౌడ్, గౌడ సంఘం నాయకుడు బాపగౌడ్, బీఆర్ఎస్ నాయకులు శ్రీనివాస్ పాల్గొన్నారు.

మోకు దెబ్బ ఆధ్వర్యంలో

మోకు దెబ్బ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్‌లో సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతి వేడుకలు మోకుదెబ్బ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మోకు దెబ్బ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కేసరి ఆంజనేయులు గౌడ్ మాట్లాడుతూ బహుజన రాజ్యస్థాపన చేసిన మొట్టమొదటి చక్రవర్తి సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ అని కొనియాడారు. ఛత్రపతి శివాజీ సమకాలికులు, బడుగు, బలహీన వర్గాలను ఏకం చేసి గోల్కొండ కోటతో పాటు తెలంగాణ ప్రాంతంలో సుమారు 32 కోటలను జయించి బడుగు బలహీనవర్గాలకు రాజ్యాధికారాన్నీ అందించిన భారతదేశపు తొలి గొప్ప బహుజన చక్రవర్తి అన్నారు. అప్పటి బ్రిటీష్ ప్రభుత్వంచే గొప్పగా కీర్తించబడి వారి చరిత్ర, విగ్రహాన్ని లండన్‌లో ప్రతిష్టాత్మక కేంబ్రిడ్జ్ యూనివర్శిటీలో భద్రపరచి ఇంగ్లాండ్‌లో గౌరవించబడుతున్న గొప్ప వ్యక్తి సర్దార్ సర్వాయి పాపన్న అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వర్ధంతి వేడుకలు అధికారికంగా నిర్వహించడం అభినందనీయమన్నారు అనంతరం కలెక్టర్‌తో పాటు, బీసీ సంక్షేమ శాఖ అధికారి సత్యనారాయణరెడ్డిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు తాళ్ల శ్రీనివాస్‌గౌడ్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బొంగుని శంకర్‌గౌడ్, జిల్లా కార్యదర్శి అన్నపూర్ణ, మురళీగౌడ్, ఆసిఫాబాద్ మండల అధ్యక్షులు ఆకుల గిరి గౌడ్, రాజన్నగౌడ్ పాల్గొన్నారు.

జన్నారం : బహుజన వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 314వ వర్ధంతిని గౌడ సంఘం మండల కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. ఈ సందర్భంగా గౌడ సంఘం మండల అధ్యక్షుడు మూల భాస్కర్ గౌడ్ మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాలకు రాజ్యాధికారం సాధించేందుకే గోల్కొండ రాజులతో పోరాటం చేసి, గెలుపొందిన తర్వాత గోల్కొండ ప్రాంతాన్ని పాలించిన మహా ఘనుడు పాపన్నగౌడ్ అన్నారు. పాపన్న గౌడ్ జీవిత చరిత్రను ప్రభుత్వం పాఠ్య అంశాల్లో చేర్చడమే గాకుండా ట్యాంక్ బండ్‌పై పాపన్న గౌడ్ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని కోరారు. కార్యక్రమంలో గౌడ సంఘం మండల ఉపాధ్యక్షుడు తనుగుల చిన్నాగౌడ్, బూమగౌడ్, ముఖ్యసలహా దారులు తిరుమల అంజాగౌడ్, గాజుల లింగాగౌడ్, పోనకల్ గౌడ సంఘం అధ్యక్షుడు బూరగడ్డ శంకరయ్య, కొండ లక్ష్మణ్, మల్లికార్జున్, వెంకగౌడ్, రమేష్‌గౌడ్ పాల్గొన్నారు.

కౌటాల : మండలకేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యాలయంలో సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. పాపన్న చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లు అలర్పించారు. ఎంపీపీ బసార్కర్ విశ్వనాథ్ మాట్లాడుతూ సర్వాయి పాపన్న అడుగుజాడల్లో నడుస్తూ ఆయన ఆశయసాధనకు కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ ఒజ్జెల మౌనీష్, ఉప సర్పంచ్ పసునూరి తిరుపతి, బీఆర్ఎస్ యువజన సంఘం మండలాధ్యక్షుడు తాళ్లపెల్లి రవీందర్‌గౌడ్ పాల్గొన్నారు.

కాసిపేట : మండలం కొండాపూర్ చౌరస్తాలో ఆదివారం బహుజన పోరాటయోధుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 313వ వర్ధంతి కార్యక్రమం మోకు దెబ్బ మండల కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. పాపన్న గౌడ్ చిత్రపటానికి గౌడ సంఘం సీనియర్ నాయకులు నేరెల్లి బుగ్గయ్య గౌడ్, పడాల మల్లేష్‌గౌడ్, పోడేటి సుమన్‌గౌడ్ పూల మాలవేసి నివాళ్లు అర్పించారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన సామాజిక చైతన్య వేదిక అధ్యక్షుడు పల్లె మల్లయ్య మాట్లాడుతూ బహుజన పోరాట యోధుడు సర్వాయి పాపన్న గౌడ్ జీవిత చరిత్ర మనువాద బ్రాహ్మణ చరిత్రకారులు ఉద్దేశపూర్వకంగానే కనుమరుగు చేశారని అన్నారు. కార్యక్రమంలో మండల మోకు దెబ్బ నాయకులు శ్రావణ్‌గౌడ్, నేరెల్లి నర్సింగం, రవి, కోడూరి గురువయ్య, పోడేటి ప్రేమ్ సాగర్, మార్క మహేష్‌గౌడ్ పాల్గొన్నారు.

బెజ్జూర్ : మండలకేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యాలయం ఆవరణలో సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ వర్ధంతిని ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాపన్న చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎంపీఓ రమేష్‌రెడ్డి, సర్పంచ్ శారద, ఉప సర్పంచ్ రాజేష్, బీఆర్ఎస్ యూత్ అధ్యక్షుడు నరేందర్‌గౌడ్, బీఆర్ఎస్ నాయకులు జావిద్ అలీ, దేవాజీ, మహేష్, కోటేశ్వర్, వెంకట్, సురేష్‌గౌడ్ పాల్గొన్నారు.

రెబ్బెన : మండలకేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ బొమ్మినేని అహల్యాదేవి, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ జుమ్డి సౌందర్య ఆనంద్ అధికారికంగా సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ 313వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ప్రజా ప్రతినిధులు, నాయకులు పాల్గొన్ని చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సర్పంచ్ అహల్యాదేవి, ఎంపీటీసీ సంఘం శ్రీనివాస్, మధునయ్య, ఉప సర్పంచ్ మడ్డి శ్రీనివాస్, మోకుదెబ్బ జిల్లా మహిళా అధ్యక్షురాలు అన్నపూర్ణ, అరుణ, మండలాధ్యక్షుడు చిరంజీవిగౌడ్, కోఆప్షన్ సభ్యుడు జహీరొద్దీన్, జాగృతి మహిళలు కుందారపు శంకరమ్మ, శాంతికుమార్, భరద్వాజ్, మురళీగౌడ్, లక్ష్మీనారాయణగౌడ్ పాల్గొన్నారు.





బెజ్జూర్‌లో...



జన్నారంలో...



కాసిపేటలో...

కాంట్రాక్ట్ కార్మికులకు క్వార్టర్లు కేటాయించాలి

- ఎస్సికేఎస్-సీఐటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి.మధు

నవతెలంగాణ-నస్పూర్

సింగరేణిలో ఖాళీగా ఉన్న క్వార్టర్లను కాంట్రాక్ట్ కార్మికులకు ఇవ్వాలని ఎస్‌సీకేఎస్-సీఐటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మధు అన్నారు. ఆదివారం శ్రీరాంపూర్ ఏరియాలో ఖాళీగా ఉన్న క్వార్టర్లను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంస్థలో కాంట్రాక్ట్ కార్మికులుగా బడుగు, బలహీన వర్గాలకు చెందిన కార్మికులే విధులు నిర్వహిస్తున్నారని, వారికి సరైన గృహాలు సైతం లేక చాలామంది కాంటాక్ట్ కార్మికులు రూ.వేలు చెల్లిస్తూ అద్దె ఇంట్లో నివసిస్తున్నారన్నారు. చాలీచాలని జీతాలతో ఇంటి కిరాయిలు చెల్లిస్తూ కాంట్రాక్ట్ కార్మికులు కాలం వెల్లదీస్తున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. సింగరేణి లాభాలలో కాంట్రాక్ట్ కార్మికులు ప్రముఖ పాత్ర పోషిస్తున్నారని, అటువంటి కార్మికులను సింగరేణి యాజమాన్యం, అధికారులు చులకనగా చూస్తున్నారని ఆరోపించారు. ఎన్నో కోట్ల విలువైన సింగరేణి ఆస్తి, క్వార్టర్లు అన్యాక్రాంతం అవుతున్నాయని, వాటిని సంస్థలో పని చేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులకు కేటాయించినట్లయితే వారికి ప్రయోజనం చేకూరుతుందన్నారు. ఇప్పటికైనా సింగరేణి యాజమాన్యం ఆ దిశగా ఆలోచించి, సింగరేణి లాభాలకు, మనుగడకు దోహదపడుతున్న కాంట్రాక్ట్ కార్మికులకు కేటాయించాలని డిమాండ్ చేశారు. సింగరేణి వ్యాప్తంగా ఉన్న కాంట్రాక్ట్ కార్మికులకు క్వార్టర్లు కేటాయించినట్లైతే వారికి చాలా వెసులుబాటుగా ఉంటుందన్న తెలిపారు. కార్యక్రమంలో రీజియన్ కార్యదర్శి దూలం శ్రీనివాస్, నాయకులు విజయ్, క్రాంతి, రమేష్ పాల్గొన్నారు.



బార్ అసోసియేషన్ అధ్యక్షునికి సన్మానం



నవతెలంగాణ-నస్పూర్

బెల్లంపల్లి బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా ఎన్నికైన చిప్ప మనోహర్‌ను సీపీఐ ఆధ్వర్యంలో ఆదివారం పార్టీ కార్యాలయంలో సన్మానించారు. ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి నియోజకవర్గ కార్యదర్శి రేగుంట చంద్రశేఖర్, రాష్ట్ర సమితి సభ్యులు మిట్టపల్లి వెంకటస్వామి, బొల్లం పూర్ణిమ, కార్యవర్గ సభ్యులు దాగం మల్లేష్, పట్టణ కార్యదర్శి డీఆర్ శ్రీధర్, జిల్లా సమితి సభ్యులు గుండ చంద్ర, మాణిక్యం, బొంతల లక్ష్మీనారాయణ, మహిళా సంఘం జిల్లా అధ్యక్షురాలు సోనీ, డీహెచ్‌పీఎస్ రాష్ట్ర సమితి సభ్యులు తిలక్, కొంకల రాజేష్, బండారు శంకర్ ల్గొన్నారు.